# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamlavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేది : 20.10.2020.**

**శ్రీయుత ఐ.శామ్యూల్ ఆనంద్ కుమార్ గారికి,**

**గౌరవ కలెక్టర్,**

**గుంటూరు జిల్లా,**

**గుంటూరు.**

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు గుంటూరు జిల్లా కలెక్టరు గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్ధం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : తాడేపల్లి మండలంలో ముంపుకు గురైన భూములు, పంటల నష్టం తీవ్రత నివారణా చర్యల నిమిత్తం...**

**ఆర్యా!**

ఎక్కువ మంది కౌలు రైతులు ముఖ్యంగా కుంచనపల్లి, గుండిమెడ, కొలనుకొండ, వడ్డేశ్వరం, మెల్లెంపూడి గ్రామాలకు సంబంధించిన వారి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గత 15 రోజుల నుంచి నీట మునిగాయి. కోట్ల రూపాయల్లో నష్టం వాటిల్లింది. కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ కాలేజీ వారు మురుగు కాల్వ మీద నిర్మాణాలు చేపట్టడం దీనికి కారణం. తూములు లేకుండా ఒక రోడ్డు నిర్మించారు. మురుగు కాల్వకు అటూ ఇటూ రెండు వైపులా కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ కాలేజి వారు భూములు కొన్నారు. ఈ విధంగా కొని మురుగు కాల్వను వీరు ఆక్రమించారు. కాల్వ దాటడానికి మూడు చోట్ల తూములతో బ్రిడ్జిలు కట్టారు. ఈ బ్రిడ్జిలు ఇరుకుగా ఉండి నీరు పోవడానికి ఆటంకమయ్యాయి. సరిగా పోవడం లేదు. వీరు కొత్తగా కొన్న భూములకు రహదారిని దృష్టిలో పెట్టుకుని ఒక పెద్ద రోడ్డు కొత్తగా నిర్మించారు. ఈ కొత్త రోడ్డు నిర్మాణంలో డ్రైన్‌కి అవసరమైన తూములు పెట్టలేదు. నీరు ఆగిపోయింది. ఇప్పుడు రైతులు దీన్ని తెగ్గొట్టారు. కోనేరు లక్ష్మయ్య కాలేజి యాజమాన్యం మూలంగా 718 ఎకరాలలో విలువైన పంటలు అరటి, పసుపు, కంద, బొప్పాయి, పుదీనా ఇతర ఆకు తోటలు పూర్తిగా నాశనమయ్యాయి. ఎకరాకు రెండు లక్షలు, మూడు లక్షలు నష్టం జరిగింది. రోడ్డును తెగ్గొట్టి ప్రొక్లెయిన్‌తో డ్రైన్‌ను పూడిక తీయించారు. కోనేరు లక్ష్మయ్య కాలేజి కాంపౌండ్ లోపలినుండి అవతలికి పోవడానికి డ్రైన్ కాల్వ ఉన్నది. ఈ కాల్వ మీద కాలేజి కాంపౌండ్ లోపల ఉన్న ఆటంకాలను తొలగించమని రైతులు కోనేరు లక్ష్మయ్య యాజమాన్యాన్ని కోరారు. వారు తీయించలేదు. చూసి రావడానికి కూడా రైతులకు అవకాశం ఇవ్వలేదు. స్వయంగా నేను వెళ్ళి చూశాను. లోపల ఈ డ్రైన్ మీద మూడు చోట్ల తూములు వేసి బ్రిడ్జిలు కట్టి ఉన్నాయి. వాటిని తొలగిస్తే తప్ప పొలాల్లో నీరు పోదు. స్వయంగా అన్ని వైపులా ఈ ఆటంకాలను పరిశీలించాను. కోనేరు లక్ష్మయ్య కాలేజి యాజమాన్యం ఈ డ్రైన్‌ను తన లోపలికి తీసుకుని గోడలు కట్టడం నేరం. వెంటనే దీన్ని తొలగించేదానికి మీరు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. అలాగే ఈ యాజమాన్యం డ్రైన్ మీద నిర్మించిన నిర్మాణాలను కూడా తొలగించేదానికి కూడా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. కోనేరు లక్ష్మయ్య కాలేజి యాజమాన్యం డ్రైన్‌ను ఆక్రమించడమే కాక పరిసర గ్రామాల రైతులను డ్రైన్ మీదకు అనుమతించలేదు. ఇది సరిగాదు. తమరు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(1) వెంటనే పంట పొలాల్లో నీరు పూర్తిగా బయటకు పోయే ఏర్పాటు చేయాలి.

(2) డ్రైనేజీ కాలువలు కొలతలు కొలిచి హద్దులు నిర్ధారణ చేయాలి. ఆక్రమణలు తొలగించాలి.

(3) రోడ్డు నిర్మాణంలో డ్రైనేజి కాల్వలకు తూములు లేకుండా చేసినదాన్ని సరిచేయాలి.

(4) ఈ ముంపు కేవలం ఇంజనీరింగ్ కాలేజీ వాళ్ళ మానవ తప్పిదం వల్లనే జరిగింది. నష్టపరిహారం రైతులకు వీరే కట్టి ఇవ్వాలి.

(5) రైతుల నష్టాన్ని ప్రభుత్వం అంచనా వేసి నష్టపరిహారాన్ని చెల్లించాలి.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి